మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం ఖాయం

-సంగారెడ్డిలో జగ్గారెడ్డి గెలుపు సునాయాసం

**సంగారెడ్డి టౌన్ సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
తెలంగాణలో రానున్న శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, సంగారెడ్డి నియోజకవర్గం నుంచి జగ్గారెడ్డి శాసన సభ్యులుగా మరో మారు శాసన సభ తలుపులు కట్టడం తథ్యమని టీజేఆర్ యువసేన జిల్లా నాయకులు, స్వర్ణ కారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మామిడి రాజు పేర్కొన్నారు. ఆదివారం జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని బడంపేట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రాచన్నస్వామి ఆలయాన్ని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజా (అభిషేకం, అన్నపూజ) కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశం, మహేష్, రమాకాంత్, సురేష్, సంతోష్, భాను తేజ తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటితో నిండిన పాఠశాల ఆవరణ

**కొల్చారం, సెప్టెంబర్4 ప్రభాతవార్త:** రెండురోజులుగా భారీగా కురుస్తున్న అకాల వర్షాలకు మండలంలోని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ చెరువును తలపిస్తుంది. దీంతో పాఠశాలకు వెళ్లాలంటే ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వర్షపు నీటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



చెరువును తలపిస్తున్న రంగంపేట ప్రభుత్వ పాఠశాల

## వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి మున్సిపాలిటీ సెపెంబరు 4,ప్రభాతవార్త:**
జిల్లాలో రెండు రోజుల పాటు కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. వర్షాల వల్ల ఎలాంటి నష్టం వాటిల్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను అదేశించారు.సోమవారం వ్యవసాయ, పంచాయతీరాజ్, నీటి పారుదల, రోడ్లు భవనాలు, మున్సిపల్ శాఖల అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. వ్యవసాయ సాగు గురించి కలెక్టర్ ఆరాతీశారు. రైతు లకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులకు సూచించారు. గ్రామాలలో, మున్సిపాలిటిలలో పారిశుధ్యం నిర్వహణ సజావుగా జరగాలన్నారు. గ్రామాల్లో శిథిలావస్థలోని భవనాలను గుర్తించాలని పంచాయతీకార్యదర్శులకు సూచించారు. వంతెనలు, రహదారులు, చెరువులు, కుంటలు దెబ్బతినకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శరత్ సూచించారు. ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టెలికాన్ఫరెన్స్‌లో ఆదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ నగేష్, వివిధ శాఖలు అధికా రులు,నియోజకవర్గం ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

**కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు...**
భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణశాఖ హెచ్చరిక మేరకు కలెక్టరేట్‌లో 08455272233 నెంబర్‌ను ఏర్పాటుచేశామని, వర్షాలవల్ల ఏదైన అను కోని సంఘటనలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే కంట్రోల్ నెంబర్‌కు ఫోన్ చేయాలని, ఇది 24 గంటలు పనిచేస్తుందని తెలిపారు.

**ఓటరు నమోదు శిబిరాలకు అనూహ్య స్పందన**
ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాలకు అనూహ్య స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక శిబిరాలలో ఐదు నియోజకవర్గాలలో 76,470 మంది కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. జిల్లాలోని 1594 పోలింగ్ కేంద్రాలలో నిర్వహించిన శిబిరాలలో కొత్త దరఖాస్తులు వచ్చాయని ప్రకటనలో తెలిపారు.

## నర్సాపూర్‌లో ఎడతెరిపి లేకుండా వర్షం

**మెదక్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** రెండు రోజులుగా నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా వర్షం కురుస్తుంటం వల్ల ప్రజలు ఇండ్లలో నుండి బయటకు రావడం లేదు. వర్షం కారణంగా నర్సాపూర్ బస్టాండ్ రోడ్డు నిర్మానుష్యంగా మారింది. రైతులు వేసిన వరి పంట నీరు లేక ఎండిపోయే దశలో వర్షం కురిసి మేలుచేసింది. కాగా వరినాట్లు వేసినప్పటినుండి సక్రమంగా వర్షాలు కురవక పోగా రైతులు ఒకింత ఆందోళనకు గురయ్యారు కాగా ప్రస్తుతం ఈ వర్షం కురియడంవల్ల రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరణ



దరఖాస్తులు స్వీకరిస్తున్న డిఆర్ఓ నగేష్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెపెంబరు 4, ప్రభాతవార్త:** సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో 29 దరఖాస్తులు వచ్చాయని సంబంధిత అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 12, మిగితావి గృహలక్ష్మికి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళిత బంధు, పింఛన్లు, ఉపాధి, బిసి కుల వృత్తులకు రూ. లక్ష ఆర్థిక సహాయం, రుణం మంజూరు, తదితర అంశాలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.

## త్వరలో సమీకృత భవన కార్యాలయం ప్రారంభిస్తాం

-సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**హుస్నాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** పట్టణ శివారులో నిర్మిస్తున్న సమీకృత కార్యాలయ సముదాయ పనులు త్వరలో పూర్తిచేసి మంత్రి హరీష్‌రావు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ తెలిపారు. సోమవారం రూ. 17కోట్లతో అధునాతన పద్దతిలో జరుగుతున్న నిర్మాణ పనులను ఆర్డీవో బెన్‌షాలోమ్‌తో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసీఆర్ సామాన్య ప్రజలకు అన్ని శాఖల అధికారులు ఒకేచోట అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్‌లో నిర్మిస్తున్న కార్యాలయ పనులు పూర్తి కావచ్చాయని, కార్యాలయంలో ఆర్డీవో, తహసీల్దార్, ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి, అటవీశాఖ,ఎస్‌టివో, అగ్రికల్చర్, ఎక్సైజ్‌అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. కార్యాలయ ప్రారంభానికి అధికారులు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరి ంచారు. కార్యక్రమంలో డిఎస్‌ఒ శ్రీనివాస్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ మూర్తి, డిటిఒ బాల్‌రాజు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, డిపివో దేవకిదేవి, డిఎవో శివప్రసాద్, నిర్మాణ ఏజెన్సి కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**రామాయంపేట,సెప్టెంబరు 4,ప్రభాతవార్త:**
లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని రామాయంపేట ఎస్ఐ రంజిత్ తెలిపారు. 1 సెప్టెంబరు నుండి 9 సెప్టెంబరు వరకు మెదక్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రీ లిటిగేషన్, బ్యాంకు, ఎలక్ట్రిసీటీ, భూతగాదాల కేసులు, వివాహ కుటుంబ తగాదాల కేసులు, బైక్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్, చెక్ బౌన్స్ వంటి కేసులు ఇరు వర్గాలు రాజీ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కాబట్టి కేసు ఉన్నటు వంటి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. దీని కోసం ఫిర్యాదు దారుడు, నేరస్తులు అందరు తమ యొక్క ఆధార్ కార్డుతో మెదక్ కోర్టుకు రావాలని తెలిపారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు**

**మెదక్ అర్బన్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్తం**
ప్రజవాణికి వస్తున్న ఫిర్యాదిదారుల సమస్యలు సావధానంగా వింటూ సమస్యల పరిష్కార దిశగా కృషిచేయాలని అదనపుకలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారుల నుండి అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు వినతుల స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి ప్రధానంగా ధరణి 38, గృహ లక్ష్మీ 2 దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ రమేష్ తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి వస్తున్న వినతులపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించాలని, గృహలక్ష్మికి సంబంధించిన వినతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలో పరిష్కారమయ్యే ఫిర్యాదులు అక్కడే పరిష్కరిస్తే ఫిర్యాదీదారులు జిల్లా కేంద్రానికి రావలసిన అవసరంఉండదని, దీనివల్ల వారికి సమయం,డబ్బు ఆదా అవుతాయని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శైలేష్, పీడీ డీఆర్‌డీవో శ్రీనివాస్, డీపీవో సాయిబాబా, డీసీఎస్‌వో బ్రహ్మారావు, ఈఈ పీఆర్ సత్యనారాయణరెడ్డి, డీఈవో గోవింద్, సీపీవో కృష్ణయ్య, పీడీ మెప్మా ఇందిరా, డీసీవో కరుణ, డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ విజయ లక్ష్మీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఫిర్యాదిదారుల నుండి వినతులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు

# టెట్ పరీక్ష నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) ఈనెల 15న నిర్వహించనుండడంతో నిర్వహణకు సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 15న పేపర్-1 ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, పేపర్-2 మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా టెట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో పేపర్ వన్ 36 సెంటర్లలో 8625 మంది, పేపర్ టూలో 30 సెంటర్లలో 6817 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని పరీక్ష ప్రశాంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన వ్యయంతో పని చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్లకు, ఎగ్జామ్ మెటీరియల్ ట్రాన్స్‌పోర్టుకు భద్రత కల్పించాలన్నారు. ఆర్టీసి అధికారులు అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులు నడపాలన్నారు. వైద్య శాఖ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్‌కు అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ అధికారులు పరీక్ష కేంద్రాలను శుభ్రంచేయించాలన్నారు. కార్యక్రమ ంలో డిఆర్వో నాగరాజమ్మ, అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఇంటర్మీ డియట్ అధికారి సూర్యప్రకాష్, విద్యుత్ ఎస్ఈ మహేష్, మున్సిపల్ కమీషనర్లు, ఆర్టీసి అధికారులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్లు

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు గరీమాఅగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసకుని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను అదేశించారు. ప్రజావాణిలో దరఖాస్తులను తీసుకోవడం ఎంత ముఖ్యమో..పరిష్కరించడం అంతే ముఖ్యమన్నారు. పరిష్కరించిన దరఖాస్తుల నివేదికను వారంలోగా అందజేయాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి మళ్లీ దరఖాస్తులు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు విధిగా హాజరు కావాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో డీఆర్వో నాగరాజమ్మ, వివిధశాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదును పరిశీలించిన ఢిల్లీ బృందం

**రామచంద్రాపురం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని పటాన్ చెరు పారిశ్రామిక వాడలో ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా బృంధం సభ్యులు ఆదివారం పర్యటించి ఓటరు నమోదుపై పరిశీలించారు. నియోజకవర్గంలోని రుద్రారం, రామచంద్రాపురం మండలంలోని తెల్లాపూర్, ఉస్మాన్‌సాగర్ గ్రామాల్లో గల పోలింగ్ బూత్‌లను ఢిల్లీ బృంధ సభ్యులు రాజేష్ కుమార్ సింగ్, సందీప్ కుమార్‌లు పరిశీలించారు. పటాన్‌చెరు మండలంలోని గీతం యూనివర్సిటీలో ఎస్‌హెచ్‌జి గ్రూప్‌లతో సమావేశం అయి ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు కార్యక్రమంతో పాటు డిఎల్‌ఓస్ పనితీరుపై ఆరా తీశారు. గ్రామాల జనాభాకు అనుగుణంగా ఓటర్లు ఉన్నారా, 18 సంవత్సరాలు పూర్తయిన అందరు ఓటరుగా నమోదు అయ్యారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కుమార్, అడిషనల్ కలెక్టర్ మాధురి, ఆర్ఓ దేవ్‌జా, ప్రత్యేక అధికారి మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్‌లు భాస్కర్, సంగ్రామ్‌రెడి, సిబ్బంది పాల్గొన్నారు.



ఓటరు నమోదుపై పోలింగ్ బూత్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎలక్షన్ కమిషన్ ఢిల్లీ బృందం

# ఒక టీచర్, ముగ్గురు విద్యార్థులు


◆ సిఎం దత్తత గ్రామంలో ప్రభుత్వ పాఠశాల తీరు ◆ ఒక గదిలోనే పాఠాలు, సామాగ్రి

**మర్కుక్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):**
అది సిఎం కెసిఆర్ దత్తత గ్రామం... అన్ని రంగాలలో ఆదర్శం... కానీ ప్రభుత్వ పాఠశాల మాత్రం మూతబడే స్థాయికి చేరుకుంది. ఇదేంటి అనుకుంటున్నారా... బడిని చూస్తే తెలుస్తుంది. ప్రభుత్వ బడిని కాపాడుకునే బాధ్యత గ్రామస్తులపై కూడా ఉంది. మండల పరిధిలోని సిఎం కెసిఆర్ దత్తత గ్రామం నర్సన్నపేట.. ఈగ్రామాన్ని 2015లో సిఎం కెసిఆర్ దత్తత తీసుకొని అన్ని రకాలుగా అభివృద్ధి చేశారు. ప్రతి ఒక్కరికి డబుల్ ఇల్లు, వ్యవసాయ పరంగా అభివృద్ధి చేశారు. ఆ సమయంలో గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సుమారు 80 మంది విద్యార్థులు ఉండేవారు. కానీ ఏడాదికి ఏడాది తగ్గుతూ వచ్చింది. చివరికి ఈ ఏడాది ఆరుగురు విద్యార్థులు మిగిలారు.

ఐదు తరగతులకు ఆరుగురు విద్యార్థులు ఉన్నారు. ప్రతిరోజూ పూర్తిగా విద్యార్థులు రాకపోవడంతో వచ్చిన ఇద్దరు ముగ్గురు విద్యార్థులకు ఉపాధ్యాయుడు పాఠాలు చెప్తున్నారు. రెండు గదులు ఉండగా అవి కాస్తా శిథిలావస్థలో ఉన్నాయి. అయినప్పటికీ ఒక గదిని స్టోర్ గదిగా మార్చుకొని అదే గదిలో తరగతులు కొనసాగుతున్నాయి. మరో గ్రామమైన సిఎం కెసిఆర్ దత్తత గ్రామం ఎర్రవల్లి ప్రభుత్వ పాఠశాల ఇటీవల మోడల్ పాఠశాల భవనం నిర్మాణం చేపట్టారు.

ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య బాగానే ఉంది. నర్సన్నపేటలో మాత్రం అందుకు భిన్నంగా ఉంది. గ్రామం నుండి ప్రతి రోజు వంద మందికిపైగా విద్యార్థులు గజ్వేల్‌తోపాటు ఇతర ప్రాం తాల్లోని ప్రైవేట్‌పాఠశాలలకు వెళ్తున్నారు. ప్రభుత్వం స్పందించి సిఎం దత్తత గ్రామం అయిన నర్సన్నపేట గ్రామ పాఠశాలను బాగు చేయాలని, విద్యార్థుల సంఖ్య పెంచాలని ప్రజలు కోరుతున్నారు.



నర్సన్నపేటలోని ప్రాథమిక పాఠశాల భవనం, పాఠశాలలో ముగ్గురు విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయుడు



తెగిపోయిన వరద కాలువ దృశ్యం

## పగిలిన సింగూరు వరద కాలువ

-ప్రమాదకరంగా ఇసోజిపేట చెరువు

**పుల్కల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇసోజిపేట నుంచి సుల్తాన్‌పూర్ వెళ్లే వరద కాలువ తెగిపోయింది. కాలువ ద్వార ప్రవహిస్తున్న నీరు ఇసోజీపేట చెరువలోకి వెళ్లడంతో చెరువు పూర్తిగా నిండిపోయి ప్రమాదకరంగా మారింది.వర్షపునీటితోపాటు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీరు అధికంగా రావడంతో ఏక్షణమైనా చెరుకు కట్ట తెగే ఆస్కారం ఉందని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు సింగూరు కాలువ నుంచి వచ్చే నీటిని నిలిపేయాలని రైతులు, ఆయా గ్రామాల ప్రజలు వనితి చేస్తున్నారు.

## 'పేట'లో వేడెక్కుతున్న రాజకీయం

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేటలో అధికార పార్టీల ఇరువర్గాల రాజకీయం రోజు రోజుకి తారా స్థాయికి చేరుకుండటంతో బిఆర్ఎస్ పార్టీ నాయకుల్లో ఆందోళన నెలకొంది. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి వర్గం, మైనంపల్లి సోషల్ సర్విస్ చైర్మన్ రోహిత్ వర్గం నాయకులు మాటాల తూటాలను పేలుస్తున్నారు. సోమవారం పట్టణ సర్పంచి రాజీరెడ్డి వార్త తో చరవాణిలో మాట్లాడారు. గత రెండు రోజుల క్రితం ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారి అభరణాల విషయమై ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డిలను విమర్శించగా భారాస పార్టీ మండలాధ్యక్షుడు రాజు, అతని వర్గం సర్పంచి రాజిరెడ్డిపై ఘాటు విమర్శలు చేశారు. ఒకరికి ఒకరు పరస్పరం వ్యక్తిగత విషయాలపై విమర్శలు చేసుకోవడంతో ఈ గోడవ కాస్తా ఎక్కడవరకు చేరుకుంటుందో అని పార్టీ వర్గాల్లో ఆందోళన నెలకొంది. అధికారంలోకి వచ్చాక, రాక ముందు ఆస్తుల వివరాలు వెల్లడించాలని, తొమ్మిదేళ్లుగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి జిల్లాకు చేసింది ఎమి లేదని ఆరోపించారు. మైనంపల్లి రోహిత్ మెదక్ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటిస్తే భారీ మెజార్టీతో గెలిపించుకొని తిరుతామని, అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే వర్గం సవాలు విసిరారు. ఎన్నికలు రాకముందే చిన్నశంకరంపేటలో బిఆర్ఎస్ పార్టీలో రాజకీయ వేడి తగలడంతో మండల ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

## రైతులు ఆయిల్‌ఫామ్ సాగుపై మొగ్గు చూపాలి

సర్వసభ్య సమావేశంలో ఎంపిపి కీర్తి సురేష్



మాట్లాడుతున్న ఎంపిపి కీర్తి సురేష్

**కోహెడ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ సర్కారు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రూ. లక్ష వరకు మండలంలో 24 కోట్ల రుణ మాఫీ చేయడం జరిగిందని ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. అలాగే మండల పరిధిలోని ప్రభుత్వ శాఖల పనితీరుపై సమావేశంలో చర్చించారు.అనంతరం ఎంపిపి కొక్కుత కీర్తిసురేష్ మాట్లాడుతూ అరోగ్య మహిళా క్లినిక్‌లో భాగంగా వివిధ క్యాన్సర్ వ్యాధులకు క్యాన్సర్ వ్యాధుల నివారణ కోసం స్కానింగ్ మిషన్ తీసుకువచ్చి వివిధ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలో రైతులు అయిల్‌ఫామ్ సాగుపై మొగ్గు చూపాలన్నారు. ప్రతి గ్రామంలో దోమల నివారణకోసం దోమలకు సంబంధించిన మందు పిచికారి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మండల అభివృద్ధికి పాటుపడాలన్నారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపిపి తడుకల రాజిరెడ్డి, ఎంపిడిఓ మధుసూదన్, డిప్యూటి తహశీల్దార్ రాజిరెడ్డి, ప్రజాప్రతినిధులు,వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**రామాయంపేట, సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణంలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభించనున్నట్లు ఇంచార్జి ప్రిన్సిపల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపతి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యాశాఖ ఆదేశా మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాత్కాలికంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతులను ప్రారంభిచనున్నట్లు ఆయన తెలిపారు. బిఏలో 60,బికాంలో60, బీఎస్సీ,బిజెడ్‌సీలో 60,ఎంపీసీలో 60 మొత్తం 240 సీట్లను దోస్తు ద్వారా కేటాయించినట్లు తెలిపారు. కావున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నేడు బిసి రౌండ్ రేబుల్ సమావేశం

**గజ్వేల్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):** మంగళవారం ప్రజ్ఞా గార్డెన్‌లో బిసి కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ జెడ్‌పిటిసి గుంటుకు మల్లేశంలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి బిసి కులాల ఐక్యవేదిక ఆహ్వానం పలుకుతుందన్నారు. నియోజకవర్గం లోని 177 గ్రామాలలో కమిటీలు వేస్తున్నామని పేర్కొన్నారు. నియో జకవర్గంలోని అన్ని మండలాలలో ఇప్పటికే సభలు, సమావేశాలు నిర్వ హించినట్లు తెలిపారు. గజ్వేల్‌లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి బిసి కులాలందరు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిసి కులాల ఐక్యవేదిక సభ్యులు రాజేశం, గుంటుకు శ్రీనివాస్, చంద నర్సింలు, రాంచంద్రాచారి, యాదగిరి, కన్నాయాదవ్, గాడిపల్లి శ్రీనివాస్, రొట్టెల శ్రీనివాస్, మురళి, హైదర్ ఇక్బాల్, మాజీ సర్పంచ్ ఐలం, మాజీ ఎంపిటిసి భూమాగౌడ్, గాడిపల్లి అనూఫ్, బలరాం, రమేష్, రొట్టెల శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిసి ఐక్య వేదిక నాయకులు

## నామట్టి నాదేశం కార్యక్రమం ప్రారంభం



ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పోరేటర్ చీరె సుచిత్ర

బేగంపేట సెప్టెంబరు 4, ప్రభాతవార్త : భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో నివసిస్తున్న నామట్టి నాదేశం ఆజాతికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం రాం గోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం నామట్టి నా దేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్, కేతినేని శ్రీధర్, సాయిముదిరాజ్, ఆషారాణి, జయ తదితరులు పాల్గొన్నారు.

## నగరం ఎంతో అభివృద్ధి చెందింది



బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్ ఆధ్వర్యంలో చేరిన యువకులు

అఫ్జల్‌గంజ్, సెప్టెంబర్ 4ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందినట్లు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. నియోజకవర్గం లోని పలు ప్రాంతాలకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువకులు నందకిషోర్‌వ్యాస్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండు వాలను కప్పారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో కృషి చేసు_న్నట్లు తెలిపారు. వృద్దులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెన్షన్లు అందచేస్తున్నట్లు తెలిపారు. రైతులకు రుణ మాఫీ, రైతుబంధు, దళిత బంధు, బిసి, మైనార్టీలకు లక్ష రూపాయల చొప్పున అందచేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు విష్ణువర్దన్, జగదీష్, అనిల్‌జైస్వాల్, అనూప్ తదితరులు పాల్గొన్నారు.

## పేరును ఓటరు లిస్ట్‌లో నమోదు చేసుకోవాలి : కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్



కొత్త ఓటర్ నమోదు పరిశీలిస్తున్న జాంబాగ్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్

గన్‌ఫౌండ్రి, సెప్టెంబర్ 4ప్రభాతవార్త:ప్రజా స్వామ్యంలో ఐదు సంవత్సరాల ఒకసారి వచ్చే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించేందుకుగాను 18 ఏళ్ల నిండిన ప్రతి ఒకరు ఓటర్ లిస్ట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ పేర్కొన్నారు. జాంబాగ్ డివిజన్‌లోని పోలింగ్‌బూత్ నెంబర్ 65లో ఓటర్ లిస్ట్ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉందన్నారు. అందుకు తమ విలువైన ఓటును ఎన్నికల సమయంలో పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘుకాంబ్లే, మయూర్ కుశాల్కర్, సతీష్, అజిత్, జిహెచ్‌ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## లాస్య నందితకు అభినందనలు తెలిపిన టూ బిహెచ్‌కె లబ్ధిదారులు



కంటోన్మెంట్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నివాసం ఉంటూ అద్దెకు ఉంటున్న లబ్ధిదారులకు సిఎం కేసిఆర్ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు శివారు ప్రాంతాల్లో కెటాయించి నందుకు సోమవారం బోయిన్‌పల్లి మార్కెట్ డైరెక్టర్ నారాయణ ఆధ్వర్యంలో లబ్ధిదారులు కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. సిఎం కేసిఆర్, దివంగత ఎమ్మెల్యే సాయన్నల సహకారంతో తమకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఉచితంగా అందాయన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు రమాదేవి, శాంతి, సీతమ్మ, గౌతమి, జానకీ, యేసు మణి, స్వాతి పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డిని కలిసిన మల్లాపూర్ రెడ్డి సంఘం ప్రతినిధులు



తార్నాక, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : మల్లాపూర్ చౌరస్తాలో శ్రీరాజా బహదూర్ వెంకటరామి రెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టించబోతున్న క్రమంలో సోమవారం నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డిని మల్లాపూర్ రెడ్డి సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి మాట్లాడుతూ నగర కోత్వాల్‌గా రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి నగరానికి సేవచేశారని కొనియాడారు. అలాంటి గొప్పవారైన రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టించడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమలో మల్లాపూర్ రెడ్డి సంఘం అధ్యక్షుడు కె.ధర్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, పద్మారెడ్డి, నరేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే ధ్యేయం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



పశువైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి సమస్యలు లేకుండా చేయడమే తన ప్రధాన ధ్యేయమని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం కూకట్‌పల్లిలో 70 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన పశు వైద్యశాలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పోరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభిచారు. అలాగే మొదటి అంతస్తులో వ్యాయామశాల కొరకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధికి ఎక్కడా నిధులు కొరత లేకుండా పనులు పూర్తి చేస్తూ వస్తున్నామని అన్నారు. ఇప్పటికీ నియోజకవర్గంలో 6000 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు సంతోష్, సెక్రటరీ ప్రభాకర్ పాల్గొన్నారు.

## ప్రతికాలనీ అభివృద్ధియే ధ్యేయం: ఎమ్మెల్యే వివేకానంద్



కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

పేట్‌బషీరాబాద్, కొంపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : 105వ రోజు ప్రగతియాత్రలో భాగంగా జీడిమెట్ల డివిజన్, కొంపల్లి మున్సిపాలిటీ పరిధుల్లోని రంగారెడ్డి బంద, జొన్నబండ కాలనీల్లో సోమవారం ఎమ్మెల్యే వివేకానంద్ పాదయాత్ర నిర్వహించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా భూగర్బడ్రైనేజీ, అంతర్గత రహదారులు, విద్యుత్ సమస్యలతో బాధపడుతున్నట్లు స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే కాలనీల్లో నెలకొన్న సమ్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కెఎంసి చైర్మన్ శ్రీశైలంయాదవ్, సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, గుమ్మడి మధుసూదన్‌రాజు, కాలే నాగేష్, అనిల్, గణేష్, ఇందిరారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## 15మంది నిమ్స్ వైద్యులకు సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు

హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త: గతకొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సీనియర్ ప్రొఫెసర్లకు ఎట్టకేలకు పదోన్నతులు లభించాయి. నిమ్స్‌లో 15మంది ప్రొఫెసర్లకు సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతి లభించింది. ఇందులో డైరెక్టర్ బీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణ, కార్డియాలజీ విభాగం నుంచి సాయి సతీష్, జనరల్ మెడిసిన్ నుంచచి వై. సత్యనారాయణరాజు, రేడియాలజీ నుంచి జోష్నారాణి, రుమటాలజీ విభాగం లిజా రాజశేఖర్, జనరల్ మెడిసిన్ నాగేశ్వర్‌రావు, ఆర్థోపెడిక్ చంద్రశేఖర్, ప్లాస్టిక్ సర్జన్ శ్రీకాంత్, అనస్తిషియా విభాగం పద్మజా, బయో కెమెస్ట్రీ సాయిబాబా, యూరాలజీ రాంరెడ్డి, మైక్రో బయాలజీ విజయధర్మతేజ, నెఫ్రాలజీ శ్రీభూషణ్ రాజు, క్లినికల్ ఫార్మా ఉషారాణిలు ఉన్నారు.

## ఎంఆర్‌పిఎస్-ఎంఎస్‌పి అనుబంధ సంఘాల హైదరాబాద్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం



సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్-ఎంఎస్‌పి అనుబంధ సంఘాల హైదరాబాద్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం సోమవారం జుబ్లీహిల్స్ నియోజకవర్గం లోని అంబేద్కర్ నగర్‌లో జుబ్లీహిల్స్ నియోజకవర్గం ఇంచార్జ్ మునిరాతి రామకృష్ణ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్‌పి హైదరాబాద్ జిల్లా ఇంచార్జీ ఇనుముల నరసన్న మాదిగ హాజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రాబోయే అత్యవసర పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణపై మాట్లాడి ప్రవేట్ బిల్లు పెట్టే విధంగా ప్రయత్నాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జాతీయ నాయకులు, సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ మంతిని సామెలు మాదిగ, ఎంఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు జెపి. లత మాదిగ, ఎంఎంఎస్ సీనియర్ నాయకురాలు సూరారం సుజాత మాదిగ, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంటోన్మెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ రామవరపు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్‌పి సనత్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ టీవీ నరసింహారావు మాదిగ, ఎంఎస్‌పి గోషామాయిల్ నియోజకవర్గం ఇంచార్జ్ కొండ్రపల్లి శివకుమార్ మాదిగ, ఎంఎస్‌పి ముషిరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జల రాజశేఖర్ మాదిగ పాల్గొన్నారు.

## పద్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రికి ఘనంగా సన్మానం



సచ్చిదానంద శాస్త్రిని సత్కరిస్తున్న కరాటే కల్యాణి

హైదరాబాద్, సెప్టెంబరు 4,ప్రభాతవార్త: పద్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రిని కరాటే కళ్యాణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదిబట్ల కళాపీఠం ఆధ్వర్యంలో మూడురోజులపాటు నిర్వహించిన హరికథ మహోత్సవాల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన్ను గజమాల, శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ కళనే నమ్ముకున్న వారి కోసం, వారి ఉపాధి కోసం కరాటే కళ్యాణి నిరంతరం చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.

## పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రిదే



తిరుమలగిరి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త: పేద ప్రజలకు సొంతింటి కళ నెరవేరేందుకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టారని మాజీ బోర్డు సభ్యుడు శ్యామ్‌కమార్ అన్నారు. సోమవారం కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు లాల్ బజార్‌లోని వార్డు కార్యాలయంలో ప్యార సాని శ్యామ్‌కుమార్‌కు 20 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మంజూరు పత్రాలను ఆయనకు చూపించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కళ నెరవేరేందుకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి వాటిని లబ్ధిదారులకు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. లాల్ బజార్ ప్రాంతానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టా సర్టిఫికెట్లను ప్రభుత్వం అందించడం అభినందనీయమన్నారు. లాల్ బజార్ ప్రాంతంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు రాని వారు నిరాశ పడవద్దని ఆయన సూచించారు.



ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న రాజశేఖర్‌యాదవ్

## శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ఎమ్మెల్సీకి ఆహ్వానం

దుండిగల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి చింతల్‌లోని పాపయ్యనగర్‌లో ఈనెల 7న యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీకృష్ణాష్టమి వేడుకలకు హాజరుకావాలని కోరుతూ దుండిగల్ మున్సిపాలిటీ యాదవ సంఘం అధ్యక్షులు అనబోయిన రాజశేఖర్‌యాదవ్ సోమవారం ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## బీసి ఐక్యవేదిక గోడపత్రిక ఆవిష్కరణ



గోడ పత్రికను ఆవిష్కరించిన ఆర్.కృష్ణయ్య

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం బీసిల ఆత్మీయ సమ్మేళనంకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సోమవారం విద్యానగర్‌లోని బీసి కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం బీసి ఐక్య వేదిక సభ్యులు ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా బీసి ఐక్యవేదిక కూకట్‌పల్లి నియోజకవర్గ కన్వీనర్ బాశెట్టి నరసింహారావు, కో కన్వీనర్ యంజాల పద్మయ్య, గున్నాల వినోద్ కుమార్, జాతీయ బీసి సంక్షేమ సంఘం, తెలంగాణ బీసి వికాస్ సమితి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తేళ్ళ హరికృష్ణ, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు సి.పండిత్ రావు చారి, బీసి వికాస్ సమితి రాష్ట్ర నాయకులు ఆకుల బాలకృష్ణ, తెలంగాణ యూత్ ఫోర్స్ అధ్యక్షులు బింగి రాములు, మున్నూరు కాపు సంఘం కూకట్‌పల్లి యూత్ జాయింట్ సెక్రటరీ పుట్టిగారి శివకుమార్ పాల్గొన్నారు.

## రౌడీషీటర్ల బైండోవర్

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : బోరబండ ప్రాంతంలో నివసించే 15మంది పాత రౌడీషీటర్లను బోరబండ పోలీసులు బైండోవర్ చేశారు. వీరిని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా ఒక్కొక్కరికి రూ.50వేల రూపాయల జరిమానా వ్యక్తిగత పూచికత్తు నిబందన విధించి ఒక సంవత్సరం కాలానికి వీరిని బైండోవర్ చేయడం జరిగింది. రానున్న గణేష్ నవరాత్రులను, మీలాద్ ఉన్ నబీ పండుగలను ఉద్దేశించి రౌడీ షీటర్లందరిని సత్ప్రవర్తన నిమిత్తం బైండోవర్ చేయడం జరిగిందని బోరబండ ఇన్స్‌పెక్టర్ కామల్ల రవి కుమార్ పేర్కొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల బ్రోచర్ విడుదల



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న లక్ష్మన్‌రావుగుప్త తదితరులు

బేగంబజార్, సెప్టెంబర్ 4ప్రభాతవార్త: నగరంలో ప్రతి యేటా నిర్వహించే వినాయక నవరాత్రి ఉత్సవాలకు అంతర్జాతీయ ఖ్యాతి దక్కిందని తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్ రావుగుప్త పేర్కొన్నారు. నగరంలోని సేనా కార్యాలయంలో ఎంవీపై సంస్థ సేనా యువజన విభాగం అధ్యక్షుడు వినీత్‌యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదిన నిర్వహించనున్న గణేష్‌నవరాత్రి స్వాగతోత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా, నగర అధ్యక్షులు మనోజ్, ప్రవీణ్‌యాదవ్‌అజయ్ నాయుడు, సతీష్‌రాజ్, జగదీశ్‌గౌడ్, నరేష్, సన్నీ, ఆశ్విన్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్‌లో రూ,48లక్షల వ్యయంతో నూతనంగా చేపడుతున్న భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని ఆయా కాలనీల్లో ప్రజావసరాలకు అనుగుణంగా మౌళికవసతులు కల్పిస్తామన్నారు.

## దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలు రాబోతున్నాయి

**-సామాన్యులు ఎన్నికల్లో పోటీ చేయని పరిస్థితి ఉంది**



కార్యక్రమంలో పాల్గొన్న ఫ్రంట్ చైర్మన్ ప్రొఫెసర్ మురళీమనోహర్, అంసోల్ లక్ష్మణ్

చిక్కడపల్లి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ఖరీదైన ఎన్నికలు రాబోతున్నాయని సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ ప్రొఫెసర్ మురళీమనోహార్ అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్‌కు సంబంధించిన అభ్యర్థుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మురళీమనోహార్ మాట్లాడుతూ నేడు సామాన్యులు ఎన్నికల్లో పోటీచేయని దుస్థితి నెలకొందని, అయితే సామాన్యులు కూడా ఎనికల్లో పోటీ చేయవచ్చునని నిరూపించడానికే తమ పొలిటికల్ ఫ్రంట్ కృషి చేస్తుందని, ఆధిపతయ కులాలు నాయకత్వం వహించడం వల్ల వారికి ఎలాంటి ఎజెండా లేకుండాపోయిందని విమర్శించారు. సామాజిక తెలంగాణ అనేది ఒక కలగానే మిగిలిందని, తెలంగాణ ఎందుకు వచ్చిందని, నిజమైన ఉద్యమకారులు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో కిందకులాల వారికి తీరని అన్యాయం జరిగిందని, విద్య, వైద్యం పూర్తిగా విధ్వంసాలకు గురైందని, ప్రజలకు అవసరమైన ఎజెండా లేకపోవడం బాధాకరమని విమర్శించారు. కార్యక్రమంలో ఫ్రంట్ నాయకులు రాందాస్ నాయక్, కన్వీనర్ బొంగు ప్రసాద్‌గౌడ్, ప్రొఫెసర్ తిరుమలి, కెవి.గౌడ్ పాల్గొన్నారు.

## కార్మిక శాఖ అధికారుల సమక్షంలో వేతన సవరణ ఒప్పందాలు



కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి సమక్షంలో వేతన సవరణ ఒప్పందాలు మార్చుకుంటున్న విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి

చిక్కడపల్లి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి ఆశయాలను ముందుకు నడిపిస్తూ విఎస్టీ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే ధృఢసంకల్పంతో విఎస్టీ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో నూతన వేతన ఒప్పందం తీసుకురావడం జరిగిందని విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి విఎస్టీ యూనియన్ కార్యాలయంలో యూనియన్ సర్వసభ్య సమావేశం వి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్మికులకు సంబంధించిన వేతన సవరణ ఒప్పందాల సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. జంటనగరాల కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, విఎస్టీ కంపెనీ హెచ్‌ఆర్ అమిత్ అరోరా, టెక్నికల్ వైస్‌ప్రెసిడెంట్ శ్రీరామ్, హెచ్‌ఆర్ ఫైనాన్స్ గుప్తారావులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఐ.ప్రభాకర్, చీఫ్ వైస్‌ప్రెసిడెంట్ బాబీ, ఉప ప్రధాన కార్యదర్శి రవియాదవ్, కోశాధికారి నరేందర్‌గౌడ్, థాంమ్సన్, రణధీర్‌రెడ్డి, రాములు, అతిక్, మల్లేష్, మధుసూదన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూలో డ్రైనేజి సమస్యకు శాశ్వత పరిష్కారం

**మేయర్ మహేందర్‌గౌడ్**



బండ్లగూడ కార్పోరేషన్‌లోని పిఅండ్‌టీ కాలనీలో రూ.82లక్షలతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజి పనులు ప్రారంభిస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తున్నామని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 7.డివిజన్ పిఅండ్‌టీ కాలనీలో రూ.82.లక్షలతో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజి పనులను కార్పోరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్‌తో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి నెలకొన్న భూగర్భ డ్రైనేజి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామన్నారు. ఒకప్పుడు బండ్లగూడ జాగీర్ అనగానే నీటి సమస్య ఉందని ప్రజలు భయపడే వారని, ఇప్పుడు నడి వేసవిలో సైతం నీటి సమస్య రాకుండా శాశ్వతంగా పరిష్కరించి చూపించామన్నారు. అలాగే భూగర్భ డ్రైనేజి సమస్యను కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రణాలికబద్దంగా పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కమీషనర్ శరత్ చంద్ర, బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కార్పోరేటర్లు ప్రశాంత్ నాయక్, సాగర్‌గౌడ్, అస్లాం, నాయకులు రాజిరెడ్డి, పాండు, ఖాజా, పాపయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై ఢీకొన్న ఆరు కార్లు

ప్రయాణికులకు గాయాలు

నార్సింగి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : భారీ వర్షం కారణంగా ముందు వెళ్తున్న వాహనాలు కనిపించక, ముందు వెళ్తున్న కారు వేగానికి పక్కనే ఉన్న కారు అద్దాలపై నీరు పడడంతో ఒక్కసారిగా డ్రైవర్ కారును ఆపివేశాడు. దీంతో వెనుకాల వస్తున్న డ్రైవర్లు వేగాన్ని అదుపు చేసుకోలేక వరుసగా ఆరు కార్లు ఒక దానికి మరొకటి ఢీకొన్నాయి. ఈ సంఘటనలో కార్లతో పాటు, కార్లలో ఉన్న పలువురు ప్రయాణీకులకు స్వల్ప గాయాలపాలయ్యారు. ఇతర వాహనాలలో వారంతా ఆసుపత్రులకు వెళ్లి చికిత్స తీసుకున్నారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఔటర్ రింగ్ రోడ్డుపై ఒకదానికి మరొకటి ఢీకొన్న ఆరు కార్లను వెంటనే అక్కడి నుంచి తొలగించారు. అలాగే ఉంచితే మళ్లీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడం వల్లనే కార్లను తొలగించామని పోలీసులు తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో వాహనదారులు నిదానంగా వెళ్లాలని, లేదంటే ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుందని పోలీసులు డ్రైవర్లను హెచ్చరించారు. వేగ నియంత్రణపై పలువురు డ్రైవర్లకు అవగాహన కల్పించారు.

## ఆర్థిక ఇబ్బందులతో న్యాయవాది ఆత్మహత్య

నార్సింగి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ తగాదాల కారణంగా ఓ న్యాయవాది ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... గండిపేట మండలం పుప్పాలగూడ ప్రాంతానికి చెందిన న్యాయవాది ముఖర్జీ గత కొంత కాలంగా ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. అలాగే భార్య తనకు దూరంగా ఉండడంతో మనస్థాపం చెంది బలవన్మరణానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి ఆలయ మహా శిఖర ప్రతిష్ఠాపన



పూజలు నిర్వహిస్తున్న యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి

చార్మినార్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త : సమాజంలోని ప్రతీ వ్యక్తి భక్తి మార్గంలో నడవాలని యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ.సుందర్‌రెడ్డి అన్నారు. లాల్‌దర్వాజ పూల్‌బాగ్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ మహా శిఖర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శ్రీ ఆంజనేయ స్వామికి సామ సుందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ మహా శిఖర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటి మాజీ చైర్మన్ బాశెట్టి లెనిన్ బాబు పలువురు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 17న బైక్ ర్యాలీ, బహిరంగ సభ

చార్మినార్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త : జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఎంఐఎం ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన మాసాబ్‌ట్యాంక్‌లోని హాకీ గ్రౌండ్‌లో బహిరంగ సభ జరుగతుందని ఎంఐఎం పిఆర్‌ఓ మహ్మద్ తౌఫీక్ తెలిపారు. నాంపల్లిలోని దర్గా యూసిఫియన్ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై పలు ప్రాంతాలు మీదుగా కొనసాగిన అనంతరం మాసాబ్‌ట్యాంక్‌లో హాకీ గ్రౌండ్‌కు చేరుకుంటుంది. మాసాబ్‌ట్యాంక్ హాకీ గ్రౌండ్‌లో 17వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న బహిరంగ సభలో ఎంఐఎం అధ్యక్షులు, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం శాసన పక్ష నాయకులు అక్బరుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు పాల్గొంటున్నారని తౌఫీక్ తెలియజేశారు.

## మహేశ్వరం అసెంబ్లీ నుండి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించండి

**కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీకి అమరేందర్‌రెడ్డి వినతి**



సరూర్‌నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త: మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ టిక్కెట్‌ను ఆశిస్తూ పార్టీ అధిష్టానవర్గానికి దరఖాస్తు చేసిన బాలాపూర్‌కు చెందిన టిపిసిసి కార్యదర్శి యెలేటి అమరేందర్‌రెడ్డి సోమవారం స్క్రీనింగ్ కమిటీకి తన బయోడేటాను అందజేశారు. గాంధీభవన్‌లో ఆయన ఆలిండియా కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యుడు మురళీధరన్, సభ్యుడు బాబా సిద్దిఖీ, ప్రోటోకాల్ చైర్మన్ వేణుగోపాలరావు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్‌లను కలిసి తన బయోడేటాను అందజేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి చేయూత



ఉప్పల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త : రామంతాపూర్ వివేక్‌నగర్‌కు చెందిన కొండేరి రామకృష్ణ గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండడంతో అతనికి బిజెపి నాయకులు, సుప్ర స్వచ్ఛంద సంస్థ చైర్మన్ గడ్డం సాయికిరణ్ చేయూత అందించారు. ఈ మేరకు సోమవారం రామంతాపూర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి రూ.పది వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ వివేక్‌నగర్‌కు చెందిన కొండేరి రామకృష్ణ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని, అతనికి చేయూత అందించినట్లు తెలిపారు. అతని కుమార్తె ఉన్నత చదువులకు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుప్ర సంస్థ ప్రతినిధులు రాగి వెంకట్‌రెడ్డి, పి.హనుమంతరావు, పి.శంకర్, ఆవుల సుధాకర్, సుదర్శన్‌రెడ్డి, అనిల్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురు ఎంపిక

**మర్కుక్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎండి. షాబుద్దీన్, పాములపర్తి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు ఎండి. అమీర్‌షరీఫ్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జైపాల్‌రెడ్డి, ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కుమార్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సభ్యులు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా అంకం వెంకటేశ్వర్లు

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):** మండలపరిధిలోని లింగారెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులునిర్వహిస్తున్న అంకం వెంకటేశ్వర్లు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. వెంకటేశ్వర్లు 2002 నుండి నేటి వరకు పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచడంలో, బడిబయట పిల్లలు లేకుండా తనవంతు బాధ్యతగా ఎప్పటికప్పుడు విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా కృషిచేయడం, అదేవిధంగా తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల పట్ల నమ్మకం కలిగేలా విద్యాబోధన చేయడం, విద్యార్థుల ప్రగతిని పెంపొందించే విధంగా టీచింగ్ లర్నింగ్ మెటీరియల్‌ను ఉపయోగిస్తూ విద్యార్థులకు ఆటపాటలతో విద్యాబోధన చేసి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు టిపిటిఎఫ్ సంఘం నేతలు అభినందనలు తెలిపారు.

## గోపాల్‌పూర్‌ను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి



ఎఫ్‌డిసి చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న గోపాల్‌పూర్ గ్రామస్తులు

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని మునిగడప గ్రామపంచాయతీ మధిర గ్రామమైన గోపాల్‌పూర్‌ను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్ సోమవారం గ్రామ నాయకులు, ప్రజలతో కలిసి గజ్వేల్ పట్టణంలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 250 మంది జనాభా కలిగిన గోపాల్‌పూర్ గ్రామం అన్ని విధాలా అభివృద్ధికి దూరమవుతుందని, గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ప్రస్తుతం మునిగడప గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నందున ప్రజలు ఏ అవసరం ఉన్నా నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మునిగడపకు వెళ్ళాల్సి వస్తుందని పేర్కొన్నారు. దీని వల్ల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్‌రావులు స్పందించి తమ గ్రామాన్ని గ్రామపంచాయతీగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చందు, గ్రామస్తులు ఉన్నారు.

## పేదలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం



పిఎం నరేంద్రమోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

**కొండపాక, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నూటికి 90 శాతం ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల పై అనేక భారాలు మోపుతూ ఉన్నత వర్గాలైన బడా భూస్వాములకు, కార్పొరేట్ బడా కంపెనీలకు దేశ సంపదను కొల్లగొట్టి వారికి ధారాదత్తం చేస్తుందని సిఐటియూ జిల్లా నాయకుడు అమ్ముల బాల్‌నర్సయ్య ఆరోపించారు. సోమవారం వెలికట్టలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నరేంద్రమోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన ధరలను తగ్గించాలని ఉపాధి లేక బిజెపి నరేంద్రమోడీ పాలనలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందని పేర్కొన్నారు. ఉపాధి కూలీలకు రూ॥ 600 పెంచాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొమురవెల్లి కనకయ్య, తాటోజు రవీంద్రచారి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బర్మ కొమురయ్య, నాయకులు రోడ్డ బెల్లమయ్య, యాదయ్య, పెరుగు యాదయ్య, శివరాజయ్య, భూమయ్య, కనకయ్య పాల్గొన్నారు.

## వేలంపాటలు నిర్వహించిన ఆలయ అధికారులు



వేలం పాటలు నిర్వహిస్తున్న అధికారులు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయంలో సోమవారం కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు సెల్ టెండర్ షాపులు మొత్తం రెండు దుకాణాలు అన్నదాన సత్రం వద్ద, యూ బిల్డింగ్ వద్ద దుకాణాలను లింగంపల్లి సురేష్, ముత్యం విజయ్‌లు దక్కించుకున్నారని ఈవో అంజయ్య తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, నీల శేఖర్, ఆలయ డైరెక్టర్ సౌజన్యరెడ్డి, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన

## వేతనం వెంటనే చెల్లించాలి

**కొమురవెల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజన కార్మికులకు అదనంగా రూ. 2 వేల ఇస్తామని సిఎం కెసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించి విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్(సీఐటీయూ) కొమురవెల్లి మండల కమిటీ అధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిప త్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ అరుట్ల రవీందర్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి పెంచిన వేతనాలు జూలై నుంచి ఇస్తామని చెప్పిన నేటికి అమలు కావడం లేదన్నారు. సిఎం కెసిఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలకు అనుగుణంగా నిధులు మంజూరు చేయాలన్నారు. నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. సబ్సీడీపై వంట గ్యాస్ అందించడంతో పాటు కొత్త మెనూను సవరించాలన్నారు. అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజన నిర్వహణను అప్పగించొద్దన్నారు. కార్యక్రమంలో కార్మికులు బాలలక్ష్మీ, పద్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**హుస్నాబాద్, సెప్టెంబరు 4,ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు సోపానాలు అని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామానికి చెందిన లబ్దిదారుడు యాస శ్రీనివాస్‌కు ఎస్సి కార్పొరేషన్ ద్వార మంజూరైన కారును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ ద్వార 8 లక్షల విలువ గల కారుకు దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం నుండి రూ 4 లక్షల 80వేల సబ్సిడిని ప్రభుత్వం అందిచగా 3లక్షల 20వేలు బ్యాంక్ రుణం అందిస్తోందన్నారు. లబ్దిదారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వార సంపద సృష్టించుకుని అభివద్ధి చెందాలని ఆకాంక్షించారు.

-అన్ని వార్గల ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం ...ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్...

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం రోజున పట్టణంలోని ఎమె ్మల్యే క్యాంపు కార్యాలయంలో అక్కన్నపేట మ ండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ఎండి గౌస్‌కు మైనార్టి బంధు చెక్కునే ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్, జడ్పిటిసి భూక్యమంగశ్రీనివాస్‌లతో కలసి అందజేశారు. ఈ



లబ్దిదారునికి కారును అందిస్తున్న ఎమ్మెల్యే

సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న అన్ని వార్గాల ప్రజలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా దళితబంధు, బిసి బంధు, మైనార్టి బంధు లాంటి సంక్షేమ పథకాలతో పాటు మరెన్నో పథకాలు అమలు చేస్తూ నేరుగా లబ్దిదారులకు అందిస్తున్నారని గుర్తుచేశారు. బిసి, మైనార్టీ బందు పథకాలకు ఎలాంటి బ్యాంకు లింకేజీ లేకుండా లక్ష ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులకు అందిచడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్, జడ్పిటిసి భూక్య మ ంగశ్రీనివాస్, హుస్నాబాద్ మాజీ ఎంపిపి ఆకుల వెంకన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

-దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా ...ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్...

దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. సోమవానం రోజున హుస్నాబాద్ మండలంలోని మహ్మ దాపూర్ గ్రామంలో మహాచండి ఆలయ నిర్మాణానికి భూమిపూజతో పాటు పందిల్ల గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయ పనులు, ఆంజనేయస్వామి ఆలయంలో ద్వజస్థంబ ప్రతిష్ట, ఆలయ శిఖర ప్రతిష్ట కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి కోరకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలలో అత్యాత్మిక వికాసానికి దేవాలయాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లకావత్ మానససుభాష్, పందిల్ల సర్పంచ్ తోడేటి రమేష్, ఎఎంసి చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, అక్కన్నపేట జడ్పిటిసి భూక్య మంగశ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రం

## ఇండియా కూటమిని చూస్తే బిజెపికి వణుకు

### టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ఇండియా కూటమిని చూస్తే బిజెపికి వణుకు పుడుతుందని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. దేశ ప్రజల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు అన్ని పార్టీలతో కూటమిగా ఇండియా ఏర్పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందన్న సంకేతాలు రావడంతోనే ఒకే దేశం ఒకేసారి ఎన్నికల పేరిట జమిలి అంటూ ముందుకు వస్తున్నారని మండిపడ్డారు. జమిలి ఎన్నికలు నిర్వహించాలనుకుంటే రెండోసారి అధికారంలోకి వచ్చినప్పుడు ఎందుకు నిర్వహించలేదన్నారు. జమిలి ఎన్నాకల కమిటీలో బిజెపికి చెందిన అనుకూలమైన వారికే చోటు ఇచ్చారని ఇతర పార్టీలను అహ్వానించలేదన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. సమావేశంలో సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు), నాయకులు తప్పెట శంకర్, గయాజుద్దీన్, మధు, రాశద్, రఘుపతి, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీహరిహరపుత్ర అయ్యప్ప క్షేత్ర వార్షికోత్సవం

**గజ్వేల్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):**

పట్టణంలోని ప్రసిద్ధ శ్రీహరిహరపుత్ర అయ్యప్ప క్షేత్రంలో సోమవారం 21వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్‌గుప్త, గురుస్వామి ఉప్పల మెట్టయ్యగుప్త, వేద పండితులు నందబాలశర్మ నేతృత్వంలో భక్తులు స్వామి వారికి విశేష పంచామృతాభిషేకం, అలంకరణ, పల్లకిసేవ, హోమాధి కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తుల భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల మధ్య శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప క్షేత్రం స్వామివారి నామ స్మరణతో మార్మోగింది. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. అనంతరం ఎర్రం శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ కేరళలోని శబరిమలై క్షేత్రాన్ని తలపించేలా గజ్వేల్‌లో ఆలయ నిర్మాణం జరిగి రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్నట్లు స్పష్టం చేశారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రంలో ప్రతినిత్యం అత్యంత భక్తిశ్రద్ధలతో పూజాది కార్యక్రమాలు జరుగుతుండగా, ప్రతి ఏటా వేలాది మంది భక్తులు గజ్వేల్ క్షేత్రం నుండి తరలివెళ్ళి శబరిమలై స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల దీక్షతో అయ్యప్ప స్వాములు అత్యంత భక్తి శ్రద్ధల మధ్య స్వామివారిని కొలుస్తుండడం ఆనవాయితీగా వస్తుందని, స్వామివారిని దర్శించి సేవించే భక్తులను చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు దుర్గాప్రసాద్, బొగ్గుల సురేష్, లగిశెట్టి దుర్గం, రవీందర్, లక్ష్మారెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాస్, నారాయణరెడ్డి, జగ్గయ్యగారి శేఖర్‌గుప్త, గంగిశెట్టి ఉమేష్, వెంకటేష్, కైలాస ప్రశాంత్, రామచంద్రం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కానుకుంట గ్రామంలో ఘనంగా పోచమ్మతల్లి బోనాలు

### కాట సుధా శ్రీనివాస్‌గౌడ్‌కు ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు

**గుమ్మడిదల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**

శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ పోచమ్మతల్లి బోనాల ఉత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్‌గౌడ్. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగ్‌రావు, ఎంపిటీసీలు గోవర్ధన్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రేణుక, గ్రామ అధ్యక్షుడు అంజద్, మైపాల్‌రెడ్డి, అజర్, మాజీ అధ్యక్షుడు వెంకటేష్, పోచయ్య, శంకరయ్య, యాదయ్య, సుధాకర్, రమేష్, భాస్కర్, ప్రేమ్‌కుమార్, నర్సింగ్‌రావు, టిరాజు, స్వామి, చిన్న, ఎల్‌రాజు, బాబు, నవీన్, సందీప్, బాలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

## గద్దర్ మనిషిగా లేకపోయినా మానసికంగా బ్రతికే ఉన్నారు

### -ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** గద్దర్ రాసి పాడిన పాటలు ప్రజలను ఎంతో చైతన్యం చేసేవని..గద్దర్ మనిషిగా లేకపోయినా మానసికంగా బ్రతికే ఉన్నారని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం చరిత్ర, తెలుగు విభాగం అధ్వర్యంలో ఒక రోజు సింపోజియం-ప్రజా ఉద్యమంలో గద్దర్ పాత్ర అనే అంశపై నిర్వహించిన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. గద్దర్ ప్రజల్లో చైతన్యం నింపుతూ ప్రజల అత్మగౌరవం కోసం గజ్జ కట్టి పాట పాడుతూ ఎన్నో ఉద్యమాలను కొనసాగించారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్.ప్రసాద్, ప్రొ॥ కాశీమ్, ఎన్.వేణుగోపాల్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్, అధ్యాపకులు డా॥ శ్రీనివాస్, డా॥ మహేందర్, డా॥ గోపాల సుదర్శనం, మధుసూదన్, డా॥ భవాని, డా॥ అయోధ్యరెడ్డి, డాక్టర్ పల్లవి, డా॥ సుజాత, చక్రహరి రమణ, రామస్వామి, నరేష్, శైలజ, భాగ్యమ్మ, నర్సింలు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెఎఫ్ డివిజన్ కమిటీ కన్వీనర్‌గా స్వామి

**గజ్వేల్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):** ఎంజెఎఫ్ గజ్వేల్ డివిజన్ కన్వీనర్‌గా గజ్వేల్ పట్టణానికి చెందిన చింతకింది స్వామి, కో-కన్వీనర్లుగా మస్కూరి స్వామి, దప్పు కరుణాకర్, మస్కూరి జాంగిర్‌లను నియమించడం జరిగింది. ఈ సమావేశానికి ఎంజెఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మరాటి కృష్ణమూర్తి హాజరై నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ళను ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చే దళితబంధు పథకంలో మాదిగ జర్నలిస్టులకు ఇవ్వాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం 6వ తేదీన 11 గంటలకు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ ధర్నాకు జిల్లాలో ఉన్న మాదిగ జర్నలిస్టులు అందరూ హాజరుకావాలని, ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని అన్ని డివిజన్ల నుండి మాదిగ జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిట్టపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అకట్టుకున్న నైనిక వర్మ కళ ప్రదర్శన

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**

ఎపిలోని కర్నూల్ జిల్లా శ్రీశైలం మల్లికార్జునస్వామి దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా జరిగిన కళ వైభవంలో సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ భవాని క్లాసికల్ డ్యాన్స్ అకాడమీ గురువు డాక్టర్ జి.భవాని విజయ్ శిష్యురాలు నైనిక వర్మ కళ ప్రదర్శన ప్రదర్శించారు. నైనిక వర్మ చేసిన కళ ప్రదర్శన చూపరులను ఎంతగానో అకట్టుకుంది. అనంతరం దేవాలయం ఈవో, నిర్వాహకులు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.




కళాప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

# నిండుకుండల్లా చెరువులు, కుంటలు

### వరదనీటిలో పంటలు-ప్రమాకరంగా ఐసోజిపేట పెద్ద చెరువు.. ట్రాక్టరపై వచ్చి పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు

**పుల్కల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**

రెండు రోజులుగా దంచి కొట్టిన భారీ వర్షాలకు ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండుకుండలా మారిపోయాయి. ఆయా గ్రామాల్లోని చెలకలు, చిన్న కాలువలు, వాగులు, వంకలు నిండుకుని పరుగులు పెడుతున్నాయి. రైతులు సాగుచేసుకుంటున్న వరి పోలాలు, పత్తి చేనులు నీట మునిగిపోయాయి. వ్యవసాయ భూముల్లో వరద నీరు పెద్దగా నిల్చుకోలేకపోవంతో రైతులు ఊపరి పీల్చుకుంటున్నారని చెప్పవచ్చు. వరద నీరంతా సమీపంలోని సింగూరు ప్రాజెక్టు పంట కాలువల్లోకి ప్రవహించడంతో ఆ కాలువలు పలుఉ ప్రాంతాల్లో దెబ్బతిన్నాయి. ప్రధాన కాలువకు అనుసంధానంగా ఉన్న బ్రాంచి కాలువలతో పాటు డీ 6 కాలువకు భారీగా గండ్లు పడ్డాయి. పుల్కల్ మండలంలోని ఐసోజిపేట గ్రామ శివారులోని పెద్ద చెరువు మీదుగా వెల్లే సింగూరు మెయిన్ బ్రాంచి కాలువకు పెద్ద గండి పడటంతో ఈ నీరంతా పెద్ద చెరువులోకి ఉధృతంగా ప్రవహిస్తోంది. గత జులై మాసంలోనే నిండు కుండలా మారిన పెద్దచెరువులోకి ఇప్పుడు వరదనీరు చేరుతుండటంతో పెద్ద చెరువు ప్రమాదకర స్థాయికి చేరుకుంది. విఠల్‌నాయక్ గిరిజనతండా సమీపంలో డీ 6 కెనాల్ గండిపడి కట్ట కోతకు గురై వరద నీరంతా వరి పోలాల మీదుగా సమీపంలోని బోతలు చెరువులోకి చేరుతుండటంతో వరి పోలాలు గట్లు ధ్వంసం అయ్యాయి. బోడతలం చెరువులో నీటిమట్టం పెరుగుతుండటంతో నీటి వల్ల వరి పొలాలునీట మునిగిపోయాయి.



తెగిన కాలువలను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అందోల్ క్రాంతి కిరణ్

**సింగూరు కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే...**

అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి ట్రాక్టర్‌లో ప్రయాణించి సింగూరుకాలువలను పరిశీలించారు. ఐసోజిపేట అటవీప్రాంతంలోని సింగూరు ప్రాజెక్టు ఎడమ కాలువ మెయిన్ బ్రాంచి కెనాల్‌కు భారీ గండిపడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కాలువలు తెగిపోకుండా శాశ్వత మరమ్మతులు చేపట్టి కాలువ గట్టును పటిష్టం చేయాలని నీటిపారుదలశాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఎస్ఈ మధుసూదన్, ఈఈ మధుసూదన్‌రావు, ఏఈ మహిపాల్ బిఆర్ఎస్ నాయకులు ముద్దాయిపేట విజయ్‌కుమార్, తాలెల్మ లింగన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

## లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూంలు కేటాయించాలి

**హుస్నాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** అర్హులైన పేదలకు ఇండ్లు కేటాయించేందుకు ప్రభుత్వం ఆరు నెలల క్రితం లాటరీ తీసి వారికి ఇప్పటి వరకు డబుల్‌బెడ్‌రూంలు కేటాయించకపోవడంతో అఖిలపక్ష నాయకులు సోమవారం పట్టణంలోని ఆరి ్డవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కిడ్రాలు తీసి ఎంపిక చేసిన ప్రజలకు ఇప్పటివరకు ఇండ్లు ఇవ్వకపోవడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి వారికి వెంటనే ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ అయిలేని మల్లిఖార్జునరెడ్డి, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వినర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్, బిజెపి కిసాన్ సంఘ్ నాయకులు కవ్వ వేణుగోపాల్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రుణాలు సకాలంలో చెల్లించాలి : మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్

**హుస్నాబాద్, సెప్టెంబరు 4,ప్రభాతవార్త :** స్టీల్‌వెండర్స్ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ అన్నారు. సోమవారం పట్టణంలో మెప్మ ఆధ్వర్యంలో పట్టణ స్వనిధి సే సమృద్ధి క్యాంప్‌ను ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీల్ వెండర్స్ ఏర్పాటుకు రుణం తీసుకున్న లబ్దిదారులకు మ ంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుణాలు తీసుకున్న ప్రతీ ఒక్కరు సకాలంలో చెలిస్తూ ఆర్థికంగా ఎదగాలన్నారు. రుణాలు చెల్లించేందుకు ఫోన్‌పే, గుగుల్‌పే లలో సైతం అవకాశం కల్పించినట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజరు రవి, మెప్మ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ రాజు, ఆర్‌పిలు సృజన, పద్మ, వాణిశ్రీ, జగదీశ్వరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం : సద్గుణరవీందర్

**కొండపాక, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యురాలు కొల సద్గుణరవీందర్ అన్నారు. సోమవారం కుకునూరుపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కొంతం కనకయ్య అనారోగ్యంతో కార్పొరేట్ అసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ఆయన కుటుంబన్ని ఆర్థికంగా అదుకొవడానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సహాకరంతో సీఎంఆర్‌ఎఫ్ నుండి రూ॥ 60 వేల చెక్కును ఆయన భార్య రజితకు అందించినట్లు ఆమె తెలిపారు. దురదృష్ట వశాత్తు కార్పొరేట్ అసుపత్రిలో చికిత్స పొందిన కొంతం కనకయ్య మృతి చెందినట్లు వివరించారు. అదే విధంగా కుమ్మరి రామవ్వకు సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ॥ 30 వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కొంతం రాజు, గౌటి శ్రీలత, బిఆర్ఎస్ నాయకులు పాల నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తెలు, మెట్టెల పంపిణీ

**మర్కుక్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పిట్ల కనకయ్య, స్వరూప దంపతుల కూతురు నిత్య వివాహానికి సోమవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, సేవారత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్యముదిరాజ్‌లు పుస్తెమెట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ చేయడంలో తృప్తి ఎంతగానో ఉంటుందని, ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగివుండాలని తెలిపారు. పేదింటి ఆడబిడ్డలకు బిఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ సర్పంచ్ భాస్కర్, పాములపర్తి, పాతూరు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మహేష్, మల్లేశ్, నాయకులు చెక్కల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావుకు వివాహ వేడుక ఆహ్వాన పత్రిక అందజేత

**మర్కుక్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ గ్రామానికి చెందిన మండల కో-ఆప్షన్ సభ్యురాలు లక్కాకుల సాహెర నరేష్ దంపతుల కుమారుడు వివాహానికి హాజరుకావాలని కోరుతూ గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, ఏఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డిలతో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఈనెల 8న అంతాయపల్లి శామీర్‌పేట వద్ద గల ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్‌లో వివాహం జరుగనుండగా మంత్రి హాజరవుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి మిత్రులు

**బెజ్జంకి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** మిత్రుడు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని తెలుసుకొని తోటి స్నేహితులు సోమవారం ఆర్థిక సహాయం అందించారు. మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన పెద్దల రమేష్ అనారోగ్య సమస్యలతో కొంత కాలం నుంచి బాధపడుతుండడంతో తోటి మిత్రులు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు.

## గౌడ సంఘం స్థలాన్ని కాపాడండి

### తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన గౌడ సంఘం నాయకులు



తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద 8 ఏళ్ల క్రితం కొమురవెల్లి గ్రామ సర్వేనెంబర్ 223/11లో కేటాయించిన 10 గుంటల ఖాళీ స్థలాన్ని కొంత మంది రాజకీయ కుట్రలతో గౌడ సంఘం నిత్య అన్నదాన సత్రం ఖాళీ స్థలాన్ని అడ్డుకునేలా చేస్తున్నారని అ స్థలాన్ని తమకే కేటాయించాలని కోరుతూ సోమవారం గౌడ సంఘం నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి దృష్టికి తీసుకెళ్లామని ఈ విషయాన్ని తహశీల్దార్, అర్డీఓకు అదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని గౌడ సంఘం నాయకులు తెలిపారు. ఇప్పటికైనా గౌడ సంఘానికి కేటాయించిన ఖాళీ స్థలాన్ని నిత్యాన్నదాన సత్రం నిర్మించుకునే విధంగా స్థలాన్ని గౌడ సంఘానికే కేటాయించాలన్నారు. తమకు కేటాయించిన స్థలంలో భూమి పూజ చేసి గతంలోనే రూ. 2 లక్షలు ఖర్చు చేసి బోరు వేసి నీటి వసతి ఏర్పాటు చేసుకున్నామన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావుతో పాటు ఎమ్మెల్యే యాదగిరిరెడ్డికి సైతం వినతి పత్రాలు అందజేశామన్నారు. తమకు కేటాయించిన భూమి ఇతరుల చేతుల్లోకి వెళ్లకుండా చూడాలని గౌడ సంఘం నాయకులు కోరారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు మెరుగు కృష్ణగౌడ్, సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్, మండల గౌడ సంఘం ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రాజుగౌడ్, కోశాధికారి బుడిగే గురువయ్యగౌడ్, బుడుగు శ్రీనుగౌడ్, మెరుగు బాలరాజుగౌడ్, ముత్యం పర్శరాములుగౌడ్, కొయ్యడ నరేష్‌గౌడ్, ముత్యం విజయ్, కనకయ్య, ఐలయ్య, ఎల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల పరిధ జంగరాయిలో సోమవారం జరిగింది. ఎస్ఐ నారాయణ గౌడ్ కథనం ప్రకారం.... గ్రామానికి చెందిన నాగమణి, సత్తిరెడ్డి(65) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుంటాడు. శుక్రవారం ఉదయం గవ్వలపల్లిలో పని ఉందని బైక్‌పై వెళ్లాడు. పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న నవిన్‌రెడ్డి సత్తిరెడ్డి కుమారునికి సమాచారం అందించాడు. వెంటనే గవ్వలపల్లిలో ఆసుపత్రికి, అటునుండి మెరుగైన వైద్యం కోసం భాగ్య నగరంలోని మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సత్తిరెడ్డి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని కుమారుడు ప్రశాంత్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న సునీతారెడ్డి తదితరులు

## పేదలకు వరం సిఎంఆర్ఎఫ్

### రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతారెడ్డి

**మెదక్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** పేదలకు వరం సిఎం సహాయ నిధి అని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని ఆమె క్యాంపు కార్యాలయంలో జగన్నాథరావు కాలనీకి చెందిన రామశంకర్‌తో పాటు వివిధ మండలాలకు చెందిన పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, బిఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, తొంట వెంకటేశ్, సూరారం నర్సింలు, షేక్ హుస్సేన్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, జెడి మహ్మద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ శేఖర్, మహేందర్‌రెడ్డి, ఉసిరికపల్లి వీరేశం, ఆంజనేయులు, మహిపాల్‌రెడ్డి, లాయక్ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, మనోహర్, శివకుమార్, మాణయ్య, ప్యాట బిక్షపతి, పెద్దపులి రాజు, కాజిపేట సుధాకర్‌రెడ్డి, విఠల్‌సేట్, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణాగౌడ్, మాజీ సర్పంచ్ చింతస్వామి, వంజరి శ్రీనివాస్, సలీం, పోచయ్య పాల్గొన్నారు.

## భారీ వర్షాలు... జలమయమైన కాలనీలు



చిన్నారులను పాఠశాల నుంచి తీసుకెళుతున్న తల్లిదండ్రులు

**జహీరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో పట్టణ శివారులోని డ్రీమ్‌వ్యాలీ, వసంత్‌విహార్ కాలనీలు జలమయమయ్యాయి. జహీరాబాద్ పట్టణంతో పాటు పరిసర మండలాల్లోనూ భారీగా వానలు పడుతుండటంతో వీధులు బురదమయం కాగా ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు రావడంతో కాలనీలు నీట మునిగాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వసంత్‌విహార్ కాలనీలోని లైసీఎం స్కూల్ విద్యార్థులు పాఠశాలకు చేరుకునేందుకు పడరాని పాట్లు పడాల్సి వచ్చింది. పాఠశాల నుంచి చిన్నారులను ఇంటికి తీసుకెళ్లేందుకు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షాలు పడిన ప్రతిసారి తమ కాలనీల్లో ఇదే పరిస్థితి అని డ్రీమ్ వ్యాలీ, గడి, వసంత్ విహార్, ఇంద్రప్రస్థ తదితర కాలనీ వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి శాశ్వతంగా సమస్య పరిష్కారం అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**మొగుడంపల్లిలో 9.6 సెంటీ మీటర్ల వర్షం...**

మొగుడంపల్లిలో 9.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైయింది. సోమవారం తెల్లవారుజాము నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు సాగు చేసుకుంటున్న పంట పొలాల్లోకి నీరు చేరుకుంది.

## ఉమ్మడి మండలంలో దంచి కొట్టిన వాన





చౌటకూరు పాఠశాల ముందు ఆగిన వర్షపు నీరు

**పుల్కల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలో సోమవారం వాన దంచికొట్టింది. సోమవారం తెల్లవారుజాము నుంచి ప్రారంభమైన వర్షం మధ్యాహ్నం వరకు అదే పనిగా కురిసింది. ఆయా గ్రామాల్లో భారీగా వాన పడటంతో వీధులన్నీ బురదమయం అయ్యాయి. ఉదయం పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు వానలో తడుస్తూ విద్యాసంస్థలకు చేరుకున్నారు. చౌటకూరులోని ప్రాథమిక పాఠశాల ముందు వర్షపు నీరు నిల్చుడంతో ఆ ప్రాంతం కాలువను తలపించింది. కాగా కురుస్తున్న వర్షాలతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు



పట్టణంలో ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న అధికారులు

**జహీరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** పట్టణంలోని వరదతో ముంపునకు గురైన ప్రాంతాలను సోమవారం అధికారులు పరిశీలించి ప్రజలకు పలు జాగ్రత్తలు సూచించారు. రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పట్టణంలోని పలు కాలనీలు ముంపుకు గురికావడతో ప్రజలు, విద్యార్థులు పాట్లు పడాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న ఆర్‌డిఓ వెంకారెడ్డి తహసీల్దార్ రవీందర్, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి ఆయా కాలనీలను పరిశీలించారు. మున్సిపల్ అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టినా వరద ఉధృతి తగ్గకుండా ఉండటంతో కాలనీలు జలమయమయ్యాయి. వరద నీటిని దిగువకు వెళ్లేవిధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డిని ఆర్‌డిఓ వెంకారెడ్డి ఆదేశించారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమీషనర్ హామీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ సంధ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


## కృంగుతున్న ఎర్ర చెరువు కట్ట

### అధికారుల నిర్లక్ష్యంతో మరో మూడు చెరువులకు వాటిల్లే ముప్పు

**గుమ్మడిదల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని అతిపెద్ద విస్తీర్ణంగలిగి వేలఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం ఉన్న ఎర్ర చెరువు భారీ వర్షాలతో నిండుకుండలా ఉంది. చెరువు కట్ట పలుమార్లు మరమ్మతు చేసిన కృంగిపోతుంది. అధికారుల పర్యవేక్షణ లేక కాంట్రాక్టర్ ఇష్టరాజ్యంగా మరమ్మత్తు చేయడం జరిగిందని జడ్పీటీసీ కుమార్‌గౌడ్ ధ్వజమెత్తారు. స్థానిక సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, వార్డు సభ్యులతో కలిసి ఆయన ఎర్ర చెరువు కట్టను పరిశీలించారు. కట్టపై కృంగిన ప్రాంతాన్ని చూసి ప్రమాదం వాటిల్లే విధంగా ఉందని అధికారులపై మండిపడ్డారు. పలుమార్లు నాసిరకంగా మరమ్మత్తు చేయడం మూలానా ప్రజాధనం లక్షల్లో వృధా తప్ప ప్రయోజనం శూన్యం అని అన్నారు. అధికారులు పట్టించుకోని సరైన పద్దతిలో మరమ్మత్తు చేసినట్లైతే ప్రస్తుత వర్షాకాలంలో ఇబ్బంది కలగకుండా ఉండేదని అన్నారు. ఇలాగే మరో రెండు రోజులు వర్షం కురిస్తే కట్టకు ప్రమాదం కనుక జరిగితే మంబాపూర్ గ్రామం పూర్తిగా నీటమునిగి మరో మూడు చెరువులకు పటేల్ చెరువు, అల్కచెరువు, వీరన్నగూడెం చెరువులకు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున తక్షణమే అధికారులు స్పందించి చెరువు కట్టను పరిశీలించి మరమ్మత్తు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# ఉసికె బావి కల్వర్టును త్వరగా పూర్తిచేస్తాం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** దశాబ్ధ కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉసికె బావి కల్వర్టు నిర్మాణ పనులకు శాశ్వత పరిష్కారంగా 2 కోట్ల రూపాయలు కేటాయించడంతో పాటు శరవేగంగా పనులు పూర్తి చేస్తామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య కాలనీ, గ్రీన్ మెడోస్, గ్రీన్ ఫీల్డ్ కాలనీలలో 2 కోట్ల 95 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితోకలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ వార్డు పరిధిలోని ఉసికె బావి నుండి రామచంద్రాపురం డివిజన్ నుండి జాతీయ రహదారికి అనుసంధానం చేసే విధంగా శాశ్వత ప్రాతిపదికన 2 కోట్ల రూపాయలతో నూతన కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే సుమారు 30 కాలనీలకు పైగా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులో వస్తుందని తెలిపారు. మున్సిపల్ నిధులతోపాటు ప్రత్యేనిధుల ద్వారా అన్ని కాలనీల్లో మౌలిక వస్తువుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తెలిపారు. సీసీ రోడ్లు, అంతర్గ మురుగునీటి కాలువలతోపాటు పార్కులు, చెరువులను సుందరీకరణ చేస్తున్నామని తెలిపారు. ఈ క్యాక్రమంలో వైస్ ఛైర్మన్ నరసింహాగౌడ్, కౌన్సిలర్లు కవిత శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, చంద్రకళ గోపాల్, బోలమణి బాలరాజు, ప్రమోద్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు యూనూస్, బీరంగూడడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ ఛైర్మన్ తులసిరెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

**దివ్యాంగులకు పెన్షన్ ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ**

దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు రూ. 500 పెన్షన్‌ను రూ. 4 వేలకు పెంచి వారి పాలిట దేవుడిగా మారిన మహోన్నత నాయకులు సిఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల పెన్షన్ లబ్ధిదారుల సంక్షేమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఇటీవల పెంచిన పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలను అమీన్‌పూర్‌కు చెందిన దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ ఎంపీపీ ఈర్ల దేవానంద్, అమీన్‌పూర్ జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, కిష్టారెడ్డిపేట సర్పంచి కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

## నీలం మధుకు మద్దతుగా గుమ్మడిదల ముదిరాజ్‌సంఘం

### ఎమ్మెల్యేగా గెలిపించుకు తీరుతామని తీర్మానం

**గుమ్మడిదల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దేవునిచెరువు నర్సింలు ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం సభ్యులు అందరూ ఏకగ్రీవ తీర్మాణం చేసి చిట్కుల్ గ్రామంలో నీలం మధుముదిరాజ్‌ను కలిసి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలపడం జరిగింది. పార్టీలకతీతంగా ముదిరాజులు సబ్బండ వర్గాలు ఒకేతాటిపైకి వచ్చి గెలిపుంచుకుంటామని వారు తెలిపారు. నీలం మధు ముదిరాజ్ ఏపార్టీనుండి పోటీచేసినా బీసీ సబ్బండ వర్గాల నేతగా పూర్తి మద్దతు అందజేసి గెలిపించి అసెంబ్లీకి పంపుతామని వారు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్‌లు, అన్ని కుల సంఘాలు కూడా నీలం మధు ముదిరాజ్‌కు పూర్తిస్థాయి మద్దతు గ్రామ గ్రామాన లభిస్తుందన్నారు. బీసీ వర్గాలు ఏకగ్రీవ తీర్మాణాలతో పూర్తిస్థాయి మద్దతు లభిస్తుందన్నారు. ఇది ఒక గ్రామానికే పరిమితం కాకుండా జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు న్యాయం జరిగే వరకు ఏకగ్రీవ తీర్మాణాలు చేసి మద్దతుగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గ్యారల మల్లేష్, ఆంజనేయులు, నాగయ్య, మల్లేశ, శ్రీశైలం, సత్యనారాయణ, రమేష, యాదకిషన్, పాండు, పోచయ్య, ధనుంజయ్, శంకర్, సుభాష్, రాజు, స్వామి, కృష్ణ, సంతోష, శ్యామల, విజయ, చంద్రకళ, జ్యోతి, నాగమణి, కిష్టమ్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న కాట శ్రీనివాస్‌గౌడ్

**అమీన్‌పూర్, సెప్టెంబర్4 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బద్ధి పోచమ్మ-మారెమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్. అనంతరం ఆలయ నిర్వాహకులు కాట శ్రీనివాస్‌గౌడ్‌ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రమేష్, మాజీ వార్డు సభ్యులు రవీందర్, ఆశగారి లక్ష్మణ్, కుమార్, ఆశయ్య, సత్తయ్య, శ్రీరాములు, శ్రీను, కేశవులు, మహేష్, సురేష్, శివ, రాము, మల్లేష్, లక్ష్మణ్, రాజు, వీరయ్య, నరసింహ, యాదగిరి, వెంకటేష్, నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ ఐటిఐలో 11న జాబ్ మేళా

**మేడ్చల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మేడ్చల్ ప్రభుత్వ ఐటిఐలో ఈ నెల 11న నిర్వహిస్తున్న అప్రెంటిన్‌షిప్ మేళా, జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మేళాలో ఎంఎన్‌సి కంపనీలు స్నైడర్ ఎలక్ట్రిక్, మేథా సర్వోడ్రైల్స్, లింక్‌వెల్ టెలిసిస్టమ్స్, ఒలెక్ట్రా గ్రీన్‌టెక్, హెచ్‌బి ఎల్ పవర్ సిస్టమ్స్, రాణె ఇంజన్ వాల్వ్, టాటా కాఫీ, మేఘాఇంజనీరింగ్‌తో పాటు 30కి పైగా కంపనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. అంతేకాకుండా ఐటిఐ ఫిట్టర్ పాసైన వారికి విదేశాలలో అసిస్టెంట్ మెషిన్ ఆపరేటర్ ఉద్యోగావకాశాన్ని కల్పించే తెలంగాణ ఓవర్సీస్ మాన్ పవర్ కంపనీ (టామ్‌కామ్) పాల్గొంటుంద ని పేర్కొన్నారు. 11న నిర్వయించే ఈ ఈ మేళాలో కోపా, ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, ఎలక్ట్రానిక్స్, టర్నర్, మెషినిస్ట్, డీజిల్ మెకానిక్, మోటర్ మెకానిక్, వెల్డర్, సివి ల్, రిఫ్రిజిరేషన్ అండ్ ఏసితో ఇతర ట్రేడ్‌లు పూర్తిచేసిన ట్రైనీలకు విద్యార్హతలనుబట్టి అప్రెంటిస్‌షిప్, జాబ్ అవకాశాలున్నాయని తెలిపారు. ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇతర అవసరాల కోసం 9963729 969, 9985490144, 9912953263 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

### మంత్రి మహేందర్‌రెడ్డిని కలిసిన ఎంపిడివోలు

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిని సోమవారం వికారాబాద్ జిల్లా ఎంపిడివోలు ఆయన క్యాంపు కార్యాలయ లో కలిసి పుష్పగుచ్ఛ ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ముగ్గురు ఎంపిక

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పెద్దశంకరంపేట మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. మండల పరిధిలోని బద్ధారం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఆనంద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సుధీర్, మోడల్ పాఠశాలలో పనిచేస్తున్న రాఘవేందర్‌లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రభుత్వం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేస్తుంది. ఈ క్రమంలో మండలం నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరిని తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

### శరవేగంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** పటాన్చెరు డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కోసం కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని భాష్యం స్కూల్ సమీపంలో 42 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న యుజిడి పనులు, కుమ్మరి బస్తీలో 16 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ మాణిక్యం, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరుణోదయ యువజన సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలి

### -ఎంపి రంజిత్‌రెడ్డిని కోరిన సంఘం సభ్యులు

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**

శంకర్‌పల్లి అరుణోదయ యువజన సంఘం ఆధునాతన సౌకర్యాలతో కూడిన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆ సంఘం నూతన కమిటీ ప్రతినిధులు చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డిని కోరారు. సంఘం అధ్యక్షుడు జూలకంటి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం సభ్యులం తా కలిసి సోమవారం ఎంపి రంజిత్‌రెడ్డిని కలిశారు. ఈ నెల 6వ తేదీనర నిర్వహించనున్న కబడ్డీ పోటీలు, ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు తమ సంఘ భవన నిర్మా ణానికి సహకరించాల్సిందిగా కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అరుణోదయ యూత్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు వై.ప్రకాష్, వైస్ ఛైర్మన్ వెంకట్ రామ్‌రెడ్డి, కౌన్సిలర్ చంద్రమౌళి, నాయకులు గోపాల్‌రెడ్డి, సాత ప్రవీణ్‌కుమార్, పార్శి బాలకిష్ణ, రఘునందన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, భరత్‌రెడ్డి, క్లబ్ సభ్యులు రంపాల్, మోహన్‌రెడ్డి, ప్రణీత్‌కుమార్, సంతోష్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, కాంత్‌రెడ్డి, సురేష్, విక్రమ్‌రెడ్డి, నాగి, అభిలష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**కొడంగల్, సెప్టెంబర్ 4ప్రభాతవార్త**

విద్యుత్ షాక్ తగిలి రైతుకు చెందిన ఎద్దు మృతిచెందిన ఘటన మండల పరిధిలోని పెద్ద నందిగామ గ్రామంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంభందించి బాధిత రైతు కథనం మేరకు..గ్రామానికి చెందిన రైతు షఫీకి చెందిన ఎద్దు సోమవారం విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందిందని రైతు వాపోయాడు. వ్యవసాయమే జీవనాధారంగా జీవనం కొనసాగిస్తున్న తన ఎద్దు మృతిచెందడంతో సుమారు 60వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.

# ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన... సర్వేపల్లి

### సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి నేడే



**న్యాల్‌కల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**

"బతకలేక బడిపంతులు" అన్నారు పూర్వీకులు, కాని ఆ పంతులు తను బ్రతకడంతో పాటు ప్రపంచానికే బ్రతుకు నేర్పించిన విద్యావేత్త. పేద కుటుంబంలో జన్మించిన ఆ బాలుడు తనకున్న జ్ఞాపక శక్తి, నేర్పరి, చురుకు ధనంతో చదువునంతా (దాదాపుగా) స్కాలర్‌షిప్‌లతోనే పూర్తి చేశాడంటే ఆ బాలకుడు ఎంత మేధావి అయి ఉంటాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. స్కాలర్‌షిప్‌లతో విద్యను పూర్తి చేసి ఆయన పేరిట స్కాలర్ షిప్‌లు జారీ అయ్యాయంటే ఆయన పనితీరు ఇట్టే అవగతమవుతుంది. ఆ బాలుడు మరెవరో కాదు, భారత దేశం మొత్తం ఆయన జన్మదినాన్నే 'ఉపాధ్యాయ దినోత్సవం'గా జరుపుకుంటున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఈ నెల 5న ఉపాధ్యాయ దినోత్సవం (సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి)ని పురుష్కరించుకుని "ప్రభాతవార్త" అందస్తున్న ప్రత్యేక కథనం... పేద బ్రాహ్మణ కుటుంబంలో 1888 సెప్టెంబరు 5న సీతమ్మ, వీరస్వామి దంపతులకు దక్షిణ భారత దేశంలోని తమిళనాడులో తిరుత్తోరిలో జన్మించారు. సర్వేపల్లి విద్య ఆసాంతం స్కాలర్‌షిప్‌లతోనే పూర్తయిందంటే అతిశయోక్తికాదు. తమిళనాడులోని తిరువాళ్లూరులోని గౌడీ, తిరుపతిలోని లూథరన్‌మిషన్ పాఠశాలల్లో, వెల్లూర్‌లోని వోరథీ, మద్రాస్‌లోని క్రిష్టియన్ కళాశాలల్లో విద్యను అందుకున్నారు. 19వ ఏటలో శివకామమ్మతో సర్వేపల్లికి వివాహం జరిగింది.

**చేపట్టిన ఉద్యోగాలు...**

21 సంవత్సర వయసులో మద్రాస్ ప్రిసిడెన్సీ కళాశాలలో ప్రొఫెసర్‌గా బాధ్యతలు చేపట్టారు. తత్వశాస్త్రంలో సర్వే ప్రతిభను గుర్తించి మైసూర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా బాధ్యతలు అప్పగించారు. రవీంద్రనాథ్ ఠాగూర్, డాక్టర్ అశుతోష్ ముఖర్జీల విన్నపం మేరకు కలకత్తాలోని విశ్వవిద్యాలయంలో "ఆచార్య" పదవిని నిర్వహించారు. ఆచార్యునిగా రచించిన "భారతీయ తత్వశాస్త్రం" గ్రంథానికి పండుతుల ప్రశంసలు అందుకున్నారు. 1931లో డాక్టర్ సిసి రెడ్డి తర్వాత ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్‌గా చేరి ప్రొఫెసర్ హిరాన్ ముఖర్జీ, హుమాయూన్ కబీర్ విన్నపంమేరకు ప్రొఫెసర్‌గా బాధ్యతలు చేపట్టారు. 1931లో 'లీగ్ ఆఫ్ నేషన్స్' ఇంటలెక్చ్యుయల్ కో-ఆపరేషన్ కమిటి సభ్యులుగా ఎన్నికయ్యారు. 1936లో ఆక్స్‌ఫర్డ్‌యూనివర్సిటీలో ప్రాశ్చమతాల గౌరవ అధ్యక్షులయ్యారు. చైనా, అమేరికా వంటి దేశాల్లో పర్యటించి ఆయన చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. 1946లో ఏర్పడిన భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులయ్యారు. 1947 ఆగస్టు 14-15వ తేదీన మధ్యరాత్రి "స్వాతంత్ర్యోదయం" సందర్భాన ఆయన చేసిన ప్రసంగం సభ్యులను ఉత్తేజపరిచింది. 1949లో భారత దేశ ఉన్నత విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టాలన్న లక్ష్యంతో నియమించిన కమిటికి రాధకృష్ణన్ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ప్రధాన మంత్రి నెహ్రూ కోరిక మేరకు 1951-62 వరకు భారత ఉపరాష్ట్రపతిగా, 1962లో రాష్ట్రపతిగా గురుతర బాధ్యతలు చేపట్టారు. నాడు సర్వే శిష్యులు, అభిమానులు పుట్టిన రోజును జరుపుదామని వినతి చేయగా "నా పుట్టిక రోజును వేరే జరుపే బదులు ఈ రోజునే "ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తే గర్విస్తానని, సంతోషిస్తానని తెలుపడంతో నాటి నుంచి కృష్ణన్ జయంతి రోజునే ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటూ వస్తున్నాము.

**సర్వేపల్లి అందుకున్న బిరుదులు...**

సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి తెచ్చిన వన్నె, కీర్తి, గుర్తింపుకు గౌరవముగానే ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాము. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన 'సర్'బిరుదును అందించింది. మానవ సమాజానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా 1954లో భారత ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకమైన "భారత రత్న" బిరుదును అందుకున్నారు. 1961లో జర్మనీ పుస్తక సదస్సు యొక్క 'శాంతి బహుమానం' పొందారు. 1963లో జూన్ 12న బంకింగ్ హోమ్ ప్యాలెస్‌లోని ఆర్డర్ ఆఫ్ మెరిట్‌కి గౌరవ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలయిన 'ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి' మొదలైన వాటి నుంచి వందకు పైగా గౌరవపురస్కారాలు, డాక్టరేట్లు సంపాదించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ 17 ఏప్రిల్ 1975లో పరమపదించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం సర్వేపల్లి సంస్మరణార్థం "రాధా కృష్ణన్ చివెనింగ్ స్కాలర్‌షిప్"ను ప్రకటించింది.

## ఘనంగా శ్రావణ మాస బోనాలు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురంలో 5 గుళ్ల పోచమ్మ, నల్ల పోచమ్మ, ఎల్లమ్మ, దేవాలయాల్లో ఆదివారం నిర్వహించిన భోనాల ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. బోనాల ఉత్సవాలకు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో 112 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈశ్వర్‌సింగ్ సంగారెడ్డి మైనార్టీ ప్రెసిడెంట్ భమీబ్ జానీ శాంతమ్మ, శ్రీరాములు పీటర్, నవీన్ గౌడ్, సతీష్ గౌడ్, గిరి, సామ్రాట్, నవీన్, రూల్, పాషా, సంతోష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బడంపేటకు వీరశైవుల పాదయాత్ర



వీరశైవుల పాదయాత్రను ప్రారంభిస్తున్న మల్కాపురం శివకుమార్

**జహీరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** లోక కళ్యాణార్థం వీరశైవులు బడంపేటకు పాదాయాత్ర నిర్వహించారు. జహీరాబాద్ పట్టణంలోని బసవ కాంప్లెక్స్ నుంచి కోహీర్ మండలం బడంపేటలో కొలువై ఉన్న రాచన్నస్వామి దేవాలయానికి వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ జండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జహీరాబాద్ వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజ్‌శెట్కార్, రేకుళ్గి సుభాష్, జిల్లా గౌరవ అధ్యక్షులు బబుపాటిల్ ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయప్రకాశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పపల్లి నర్సింలు, ఆగుర్ శివరాజ్, సంతోష్ పాటిల్, ప్రశాంత్ పాటిల్, అరుణ్, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర నాయకులు అడికే జగదీశ్వర్, సులగంటి సిద్దేశ్వర్, గంధం శ్రవణ్‌కుమార్, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. బడంపేటకు చేరుకున్న పాదయాత్ర బంధం సభ్యులకు ఆలయ ఇఒ శివరుద్రప్ప స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు శివమూర్తి స్వామి, జగదీశ్వర్ స్వామిలు మంత్రాలు వల్లిస్తుండగా పాదయాత్రీలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### బిఎల్‌ఓలకు బ్యాగుల అందచేత

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కంగ్టి మండలంలోని బిఎల్‌ఓలకు సోమవారం తహసీల్దార్ విష్ణుసాగర్ బ్యాగులను పంపిణీ చేశారు. ఆయాగ్రామాల్లోని 43 మంది బిఎల్‌ఓలతో ప్రత్యేకంగా సమావేశమై ఓటరు నమోదుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి బ్యాగులను అందచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జుబేర్, రెవిన్యూ సిబ్బంది, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

### నిత్యావసర ధరలను తగ్గించాలి-నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

**కంది, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరిసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని కాశీపూర్‌గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పి అశోక్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలను పెంచి ప్రధాన మంత్రి పేదల నడ్డి విరిచారన్నారు. పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కేంద్రం పాలన సాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం హరిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి, నాయకులు కుమార్, ప్రభాకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ అభివృద్ధికి చివరి వరకు పోరాడతా

### -ఆత్మీయ సమ్మేళనంలో ఢిల్లీ వసంత్



మాట్లాడుతున్న ఢిల్లీ వసంత్

**జహీరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తన చివరి శ్వాస వరకు పోరాడతానని బిఆర్ఎస్ నాయకులు, సామాజిక ఉద్యమకారులు ఢిల్లీ వసంత్ అన్నారు. సోమవారం పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ చక్కర కర్మాగార రక్షణకై వినూత్న ప్రతిపాదన చేసినట్లు, సిఎం కెసిఆర్‌కు బహిరంగ వినతిపత్రంతో నివేదించామన్నారు. తాను ఏకలవ్యుడిగా పనిచేస్తానంటూ సిఎం కేసీఆర్ మీద అభిమానంతో 72 గంటల పాటు సామూహిక ప్రార్థనని ప్రకటించాడు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ముగిసాక మహిళలు ఢిల్లీ వసంత్‌ను ఆశీర్వదించిన తీరు ఆకట్టుకుంది. జయహో జహీరాబాద్ నినాదంతో రెండున్నర సంవత్సరాలుగా ఢిల్లీ వసంత్ చేసిన కృషికి ఫలితం దక్కాలని మహిళలు వేడుకోవడం కానవచ్చింది. కార్యక్రమంలో మహిళలు, రైతులు, ఆయా సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మేధావులు, నిరుద్యోగులు, ఢిల్లీ వసంత్ బృందం సభ్యులు మహిపాల్‌యాదవ్, బిల్లీపురం మాధవరెడ్డి, అశోక్‌పాటిల్, విశాల్ గోడకే, రహీంఖురేషి, రమేష్ బాబు కుల్‌కర్ణి, అబ్బాస్ మియా, కరణం రవి, మల్లేష్‌యాదవ్, పాపయ్య, విక్రమ్, ఆనంద్ ఈశ్వర్, హనుమంతు, ఓంకార్, యాసిర్ ఖాన్, బన్సీలాల్, ముదిగొండ శ్రీనివాస్, విష్ణు, శ్రీనివాస్, దినేష్, గోవింద్‌రెడ్డి, భూమన్ స్టీవెన్సన్, అనిల్, శంకరయ్య, ఖాదర్, బాలకృష్ణ, హమీద్ సాబ్ గోపాల్ పాల్గొన్నారు.

### ఆసరా పింఛన్ అందించడంలో తెలంగాణ దేశంలోనే మొదటిస్థానం

### ఎంపిపి సద్ది ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి

**గుమ్మడిదల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**

సోమవారం రోజున పటాన్‌చెరువు జిఎంఆర్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో కొత్తగా పెంచిన ఆసరా పింఛన్ లబ్దిదారులకు అందించడం జరిగిందని ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మండలంలోని ఆసరా పింఛన్ దివ్యాంగులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రవీణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాసోపేతంగా నిర్ణయాలు తీసుకొని పేద ప్రజలకు అన్ని వర్గాల వారికి అందే విధంగా పథకాలు ప్రవేశపెట్టి ప్రతి గడపగడపకు ప్రభుత్వ పథకం అందే విధంగా చేయుచున్న ఘనత కేసీఆర్‌దే అని అట్టి పథకాలను ప్రతి మారుమూల గ్రామాల ప్రజలకు అందేవిధంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చర్యలు తీసుకొని అందివ్వడంలో ముఖ్య భూమిక పాత్ర వహిస్తున్నారని అన్నారు. ప్రతి పేదవారి ముఖంలో చిరునవ్వు చూస్తూ వారి సంతోషంలోనే ఆశీస్సులుగా భావిస్తున్న ఏకైక వ్యక్తి గూడెం మహిపాల్‌రెడ్డి అని అన్నారు. ప్రభుత్వ నిధులే కాక సొంత నిధులను వేచించి గ్రామాల అభివృద్ధి కోసం దోహదపడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుమార్‌గౌడ్, మండల అధ్యక్షుడు హుసేన్, సర్పంచులు నర్సింహారెడ్డి, మేడిపల్లి మురళి, దోమదుగు సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్, కంజర్ల శ్రీనివాస్, ఎంపీడివో చంద్రశేఖర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సద్ది విజయభాస్కర్‌రెడ్డి, వేణు, నక్క వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**జహీరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి(40) మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి 1గంట ప్రాంతంలో జరిగింది. చిరాగ్‌పల్లి ఎస్ఐ కథనం ప్రకారం... జాతీయ రహదారి సత్వార్ గ్రామ శివారులో కాలి నడకన వెళుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం వెనక నుంచి ఢీకొనడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మార్చురీలో భద్రపర్చినట్లు పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తి ఆకుపచ్చ రంగు తెలుపు అడ్డం గీతల రౌండ్ నెక్ టీ షర్టు, నీలం రంగు జీన్ ఫ్యాంటు ధరించి ఉన్నాడన్నారు. గుర్తు తెలియని వ్యక్తిని గుర్తిస్తే 8712656766కు సమాచారం అందించాలని ఎస్ఐ పేర్కొన్నారు.